ISSN 2454-2695
Vol 8 Issue 03
March 2022

# రాజకీయాలు - సామాజిక మాధ్యమాలు

**M. Sandia Rani**
*Lecturer, Dept. of Telugu*
*St. Pious X Degree & PG College for Women*

ప్రజాజీవితాన్ని రాజకీయరంగాన్ని సామాజిక మాధ్యమాలు మౌలికంగా మార్చేస్తాయి. ప్రస్తుతం

ప్రపంచంలో ఏ దేశ రాజకీయాలైన సామాజిక మాధ్యమాలపై ఆధారపడి ఉన్నాయడంలోఆశ్చర్యం లేదు. ప్రతి రాజకీయ పార్టీ సాధ్యమైనంతవరకు సామాజిక మాధ్యమాలను వినియోగించుకుంటున్నాయి. ప్రజాజీవితాన్ని రాజకీయరంగాన్ని సామాజిక మాధ్యమాలు మౌలికంగా మార్చేస్తాయి. ప్రస్తుతం ప్రపంచంలో ఏ దేశ రాజకీయాలైన సామాజిక మాధ్యమాలపై ఆధారపడి ఉన్నాయడంలోఆశ్చర్యం లేదు. ప్రతి రాజకీయ పార్టీ సాధ్యమైనంతవరకు సామాజిక మాధ్యమాలను వినియోగించుకుంటున్నాయి. సామాజిక మాధ్యమాల్లో ప్రసారమయ్యే బూటకపు ప్రచారం ఖచ్చితంగా ఎన్నికలపై ప్రభావం చూపుతుంది. రాజకీయనాయకులు డబ్బు ఖర్చుపెట్టి తనవర్గంతో లేనిపోని విషయాలను ప్రత్యర్థివర్గంపై మాధ్యమాల్లో ప్రచారం చేయించడంవల్ల పజస్వామ్యానికే ముప్పు ఏర్పడుతుంది. మాధ్యమాలద్వార ఒకరిపై ఒకరు విద్వేష పూరిత వ్యాఖ్యలు చేసుకుంటూ తమ బాధ్యతను మరచి ప్రవర్తిస్తున్నారు. ప్రజలు కూడ అవే సత్యమని నమ్మేస్తున్నారు. ప్రభుత్వాలు దీనిపై తీసుకొచ్చిన చట్టాలు కూడ నిర్వీర్యమవుతున్నాయి. ప్రభుత్వాలు తమ చేతల ద్వార పథకాలను అమలుపరచి ప్రజాజీవితాన్ని మెరుగు పరచాలి. కాని ప్రచారాల ద్వారకాదు. ఎంతఖర్చుపెట్టి ప్రచారాలు చేసినగాని ప్రజల్లో అసంతృప్తి కలిగినపుడు ప్రభుత్వాలు విశ్వాసాన్ని కోల్పోతాయి. కాబట్టి రాజకీయనాయకులు విధేయతతో నమ్మకంతో పనిచేయాలిగాని ప్రచారలతోకాదు.

డిజిటల్ ప్రపంచంలో కొన్ని రాజకీయ పక్షాలు తమ ఎజండాను మిగితావారికన్న ఎక్కువ శక్తివంతంగా ప్రాచారంచేసె అవకాశం ఉంటుంది. అన్ని పార్టీకు అలాంటి అవకాశం లేకపోవచ్చు. ప్రచానికి అంతడబ్బు లేకపోవచ్చు.దీనివల్ల రాజకీయాలలో నాణ్యత తగ్గుతుంది. చిన్నరాజకీయపార్టీలు సమర్థవంతంగా ప్రత్యర్థులను ఎదుర్కోలేవు ఓటుబ్యాంకును సమీకరించలేవు. ఇది ఎన్నికల నైతికతకు ముఖ్యంగా అతిపెద్ద ప్రజాస్వామ్యానికి నష్టం వాటిల్లేచర్య. అంతర్జాలం మన రాజకీయ జీవితాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో గమనించాలి.అప్పుడే కొత్త శాసన వ్యవస్థను

ISSN 2454-2695
Vol 8 Issue 03
March 2022

రూపొందించగలం. మన భావప్రకటన స్వేచ్ఛ అన్నింటిని మించిందని గ్రహించగలం. సామాజిక మాధ్యమాలు వాటిని నడిపె సంస్థలు రాజకీయ పక్షాలు బాధ్యత వహించాలి. కొన్ని కమీటీలు వేసి వాటిద్వార మాధ్యమాలపై ఆంక్షలు విధించాలి. ఎవరి వచ్చినట్లు వారు ప్రవర్తించకుండ వాటికి కొన్ని నియమాలు సూచించాలి. ఆ నియమాలను ఉల్లంఘించిన వారిపై నిషేధం విధించాలి. ఇలాంటి చర్యలద్వార కొంచమైన మార్పు వస్తుంది.

డిజిటల్ మీడియా నైతిక నియమావళిపై ప్రభుత్వాలు ఏమంటున్నాయి. సామాజిక మాధ్యమాలు

భారతదేంలో కార్యకలాపాలు సాగించుకోవచ్చుగాని భారతరాజ్యంగాన్ని చట్టాలను అనుసరించాలి ప్రశ్నలు సంధించడానికి విమర్శలకు సామాజిక వేదికను వినియోగించుకోవచ్చు. సామాజిక మాధ్యమ వేదికల ద్వార సాధారణ వినియోగదారులకు ఎలాంటి నష్టం వాటిల్లకూడదు డిజిటల్మీడియాకు సంబంధించి వినియోగదారుల పారదర్శకత జవాబుదారితనం ఆయా సామాజిక వ్యవస్థలకు ఉండాలి.

# మనదేశంలో సామాజిక మాధ్యమాలు వినియోగదారులు

- వాట్సప్ వినియోగించేనవారు :53 కోట్లు మంది.
- యూట్యూబ్ వినియోగించేనవారు :44.8 కోట్ల మంది.
- ఇన్ స్టాగ్రామ్ వినియోగించేనవారు :21 కోట్ల మంది.
- ట్విట్టర్ వినియోగదారులు కోటి డెబ్బైయిదు లక్షలమంది.

దేశంలోని సామాన్య ప్రజలు పౌరులు తమ సృజనాత్మకతను ప్రదర్శించేందుకు ప్రశ్నలు సంధించడానికి సమాచారం తెలుసుకోవడానికి తమ అభిప్రాయాలను ఇతరులతో పంచుకునేందుకు

సామాజిక మాధ్యమ వేదికలు ఉపయోగపడుతున్నాయి.వారు ప్రభుత్వాన్ని ప్రభుత్వ ఉద్యోగులను అధికారులను విమర్శించేందుకు కూడ ఇవి ఉపయోగపడుతున్నాయి. దేన్నయిన విమర్శించడం విభేదించడం ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత ఆవశ్యకమైన అంశంగా ప్రభుత్వం గుర్తించింది. ఆ హక్కును గౌరవిస్తుంది. దేశంలో సామాజిక మాధ్యమాలు పనిచేయడం వారు వాణిజ్య పరంగా కార్యకలాపాలు సాగిస్తూ లాభాలు ఆర్జించడంవంటి వంటి అంశాలను ప్రభుత్వం స్వాగతిస్తుంది. ఇవి కాకుండ మాధ్యమాల్లో కక్ష్యసాధింపు చర్యలు మహిళల అసభ్యచిత్రాలను ప్రదర్శించడం వంటి చర్యలు చేయకూడదు. అలాంటివారిపై కఠినమైన చట్టాలను ఉపయోగించాలి. జాతి విద్రోహశక్తులు సామాజిక మాధ్యమాలను దుర్వినియోగం చేయడాన్ని అడ్డుకోవాలి. సాంకేతిక పరిజ్ఞానంతో సామాజిక మాధ్యమాలు భారతదేశంలో ప్రతిప్రాంతంలో గ్రామాలు పట్టణాలుఅని కాకుండ ప్రతిచోట మరింత బలోపేతమైయ్యాయి.విద్యార్థులకు కూడ మాధ్యమాల్లో పోటి పరిక్షలు నిర్వహించడంవల్ల అనేక మంది విద్యార్థులకు మరియు

ISSN 2454-2695
Vol 8 Issue 03
March 2022

నిరుద్యోగులకు మాధ్యమాలుఎంతో సహాయ పడుతున్నాయి. అనేక విషయాలను చర్చిస్తూ సర్టిఫికెట్ కోర్సులు విద్యకు సంబంధించిన కోర్సులు శిక్షణ సంస్థలద్వార శిక్షణ పొందుతున్నారు .సామాజిక మాధ్యమాలు అనేవి కత్తిలాంటివి వాటిని ఉపయోగించే తీరును బట్టి వాటిని మంచికి చెడుకు రెండు రకాలుగ ఉపయోగించు కోవచ్చు. ఎన్నో విషయాలు నేర్చుకుని వాటి ద్వార ఉపాది పొందినవాల్లు చాలమంది ఉన్నారు. ఇవే కాకుండ మాధ్యమాలు మన నిజ జీవితంలో విడదీయరాని భాగంగా తయారయ్యాయి. ఇప్పటి నాయకుల గెలుపు ఓటమిలు కూడ దాదాపు మాధ్యమాలమీద ఆధారపడుతున్నాయి. చాలమట్టుకు మాధ్యమాలు దుర్వినియోగానికి గురి అవుతున్నాయి. మాధ్యమాలు సమాజహితం కోసమే పనిచేయాలి గాని వాటి యొక్క రేటింగ్ పెంచుకోవడానికి కాదు.కొన్ని మీడియాల్లో చూస్తున్నాము ఒక రాజకీయ పార్టీ పరంగా గాని ఒక వ్యక్తి పరంగా గాని పనిచేస్తున్నాయి గాని కొంచమైన విశ్వసనీయతలేదు .అలాంటివాటివల్ల సమాజానికి చేటు జరుగుతుంది తప్ప మంచి జరగదు. కాబట్టి సాధ్యమైంతవరకు సామాజిక మాధ్యమాలు సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరించాలి సమాజ శ్రేయస్సు కై కృషి చేయాలి.

--